క్లుప్తంగా

కర్నాటక డెప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన నేతలు



ఇబ్రహీంపట్నం: కర్నాటకు డెప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నంలో ఘన స్వాగతం పలికారు. కర్నాటక నుంచి గన్నవరం విమానాశ్రయంలో దిగిన ఆయన రోడ్డు మార్గంలో తెలంగాణ రాష్ట్రం కోదాడ వద్ద జరిగే బహిరంగ సభలో పాల్గొనేందుకు వెళ్తుండగా డీసీసీ అధ్యక్షుడు బొర్రా కిరణ్, పీసీసీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుంకర పద్మశ్రీ తదితరులు కొండపల్లి బొమ్మ అందజేసి స్వాగతం పలికారు.

ఇయరింగ్ హెడ్ మిషన్ల పంపిణీ

కొండపల్లి(ఇబ్రహీంపట్నం):కొండపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు అందిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి ఇండస్ట్రీయల్ పార్క్ అధ్యక్షుడు రేగళ్ల రఘునాథరెడ్డి తెలిపారు. వినికిడిలోపం కలిగిన వారికి డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్లు బి.కృష్ణారెడ్డి, ఎస్.బుల్లిరాజు చౌదరి, చనుమోలు వెంకటేశ్వరరావుతో కలిసి శుక్రవారం ఇయరింగ్ హెడ్ మిషన్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కొండపల్లి ఐడీఏలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద ప్యూర్‌ఫైడ్ వాటర్ ఫిల్టర్, సులభ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని ఆర్కే కళాశాల చైర్మన్ ఎంఎం.కొండయ్య అన్నారు. కళాశాలలో ఐపోరియా 2కే23 బీటెక్ నూతన విద్యార్థుల స్వాగతం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. బీటెక్ సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కోశాధికారి గౌరీ అమర్‌నాథ్, ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ సాయిరామ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో బాలుడికి గాయాలు

ఇబ్రహీంపట్నం: పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఇంటిముందు ఆడుకుంటున్న పన్నెండేళ్ల మనోజ్‌సాయి అనే బాలుడిపై కోతులు దాడి చేశాయి. శుక్రవారం జరిగిన దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. తల్లిదండ్రులు బాలుడిని ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కోతుల దాడిని నివారించేందుకు మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

నలుగురికి గాయాలు

గంపలగూడెం: తిరువూరు–మధిర ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై మండలంలోని సత్యాలపాడు–చల్లగుండ్లవారిపాలెం నడుమ ఎదురెదురుగా వస్తున్నరెండు కార్లు ఢీకొన్నాయి. ఘటనలో రెండుకార్లలో ప్రయాణిస్తున్న గంపలగూడెంకు చెందిన కే కౌశల్య, కే రుక్మిణీ, కే.వల్లి, కే కార్తీకలకు గాయాలయ్యాయి.

ట్యాబ్‌ల పంపిణీ

విస్సన్నపేట:స్థానిక భవితా సెంటర్‌లో ప్రత్యేకావసరాలు గల విద్యార్థులకు ఎంఈఓ–2 సుధాకర్‌ట్యాబ్‌లను శుక్రవారం అందజేశారు. జెడ్పీ హైస్కూల్ విద్యార్థినికి, కొండపర్వ ఎంపీయూపీ పాఠశాల విద్యార్థినికి ట్యాబ్‌లు అందజేశారు. విద్యార్థులకు ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం వీఎస్ ప్రసాద్, ప్రత్యేక ఉపాధ్యాయులు వి. లజపతిరావు, ఎం.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఏపీకి సీఎం జగన్ నాయకత్వం అవసరం

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి అవసరమని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మైలవరం నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతోంది. ఇబ్రహీంపట్నం మూడో సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి కేటాయించిన నిధులు, లబ్ధిదారుల వివరాల బోర్డులు ప్రదర్శించారు. సచివాలయం పరిధిలో డీబీటీ ద్వారా రూ.23,77,47,340, నాన్ డీబీటీ ద్వారా రూ.19,19,73,358 నగదు మొత్తం సుమారు రూ.42.97 కోట్లు విడుదల అయ్యాయన్నారు. అభివృద్ధి పనులకు రూ.3.07కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. నాయకులు కె.గురవయ్య, మునగాల శివారెడ్డి, పోలగంగు రాణి, పోరంకి పద్మావతి, లంకే అంకమోహనరావు, మిక్కిలి శరభయ్య, గుంజా శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం–2 గ్రామ సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సంక్షేమం, అభివృద్ధి పథకాలపై బోర్డులను ప్రదర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మైలవరం–2 సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలకు రూ.29.85కోట్లు, అభివృద్ధికి రూ.2 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ సచివాలయం పరిధిలో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ప్రత్యక్ష నగదు బదిలీ) ద్వారా రూ.18,33,74,,995 చెల్లించగా, నాన్ డీబీటీ కింద రూ.11,51,72,095 చెల్లించారన్నారు. జన్మభూమి కమిటీల నియంతృత్వ పోకడల గత ప్రభుత్వం పెత్తందారీ పాలన కావాలా, సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా బ్యాంకు ఖాతాలకు చెల్లిస్తూ అవినీతి లేని పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ కావాలా అనేది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. నియోజకవర్గంలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వలేని ఉమా కావాలో ఇప్పటికే నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇచ్చి పేదల సొంతింటి కల సాకారం చేసిన వసంత వెంకట కృష్ణప్రసాద్ కావాలో కూడా ప్రజలు తేల్చుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

అన్ని హామీలు నెరవేర్చిన సీఎం

తిరువూరు:గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. శుక్రవారం తిరువూరు నగర పంచాయతీలోని 7వ సచివాలయంలో పల్లెకుపోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయంలో సంక్షేమ పథకా ల బోర్డులను ఆవిష్కరించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు వెంకటేశ్వరి, విజయలక్ష్మి, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీపురం(తిరువూరురూరల్): సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వలంటీర్లు, అధికారులదేనని తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపురంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి,ఎంపీటీసీ కోటేశ్వరి, ఈవోపీఆర్‌డీ వెంకటరత్నం, పంచాయతీ, సచివాలయాల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

విస్సన్నపేట: అర్హతే ప్రామాణికంగా పార్టీల కతీతంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అన్నారు. స్థానిక గ్రామ సచివాలయం–1 పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమం, ఏపీకీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఎంపీపీతో పాటు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు. సచివాలయం–1 పరిధిలో రూ.60 కోట్లకు పైగా ఇవ్వటం జరిగిందని ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ తెలిపారు.



ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

పార్టీ జెండా ఆవిష్కరణ

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో స్థానిక షాదీఖానా సమీపంలో వైఎస్సార్ సీపీ జెండాను లోకేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, వైస్ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ అనుమోలు శివబాజీ, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, ఎంపీటీసీ సభ్యులు షేక్ రజీయాబేగం, జి.మల్లయ్య, సొసైటీ అధ్యక్షుడు రెడ్డి ముత్యాలరావు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు దస్తగిరి, పార్టీ నాయకులు పిల్లి రాజేష్ పాల్గొన్నారు.

నూజివీడు:మండలంలోని అన్నవరంలో శుక్రవారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ శిరీష సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వల్ల పొందిన లబ్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈవోపీఆర్డీ టీ సరస్వతి, సర్పంచి మొలుగుమాటి శ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరేపల్లి రాంబాబు, పలువురు వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు జరగాలంటే మళ్లీ ముఖ్యంత్రిగా జగనే ఉండాలని ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. గుంటుపల్లి రెండో సచివాలయం పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేసిన పథకాలు వివరించేందుకు ఏర్పాటు చేసిన పల్లెకు పోదాం కార్యక్రమంలో శుక్రవారం ఆమె పాల్గొన్నారు. సంక్షేమం, లబ్ధిదారుల వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డు, వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో రామకృష్ణనాయక్, పంచాయతీ కార్యదర్శి మునేశ్వరరావు, ఉపసర్పంచి మేరి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ కోసూరు వెంకటేష్ పాల్గొన్నారు.



తిరువూరు 7వ సచివాలయంలో 'పల్లెకు పోదాం' ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఏ.కొండూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని జెడ్పీటీసీ భూక్యా గనియా పేర్కొన్నారు. చీమలపాడు లో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వ, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ మోర్ల లక్ష్మీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు బి.నాగకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు జి.వెంకట్రావు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా వైఎస్సార్ సీపీ

ముసునూరు: రాష్ట్ర అభివృద్ధికి చిరునామా వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, ఎంపీపీ రాజానాయనలు తెలిపారు. శుక్రవారం మండలంలోని రమణక్కపేట సచివాలయంలో నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో గ్రామంలో పథకాల రూపంలో రూ.20.16 కోట్లు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.6.86 కోట్ల నిధులు ఖర్చు చేసిందని అన్నారు. అనంతరం పథకాల లబ్ధిదారుల వివరాలు తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు రంగు సత్యనారాయణ, ఎంపీటీసీ కొండా దుర్గా భవానీ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఇంటింటా ప్రచారం చేశారు. సర్పంచ్ సొసైటీ అధ్యక్షుడు ఎన్ లక్ష్మయ్య, పార్టీ నాయకులు కాంతారావు, కరమ్‌చంద్ గాంధీ, వెంకట్రావు, నాగాచారి, వణకూరి శ్రీను,రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

ఆగిరిపల్లి: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు అన్నారు. ఆగిరిపల్లి సచివాలయం–1లో రూ.41.91 కోట్లు అభివృద్ధి, పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగని నరసింహారావు ఎస్సీ ఏరియాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, ఉపాధ్యక్షురాలు పావనజ్యోతి సుజన కుమారి, ఎంపీటీసీ శంసున్ బేగం, ఈవోపీఆర్డీ శేఖర్, సాదం గోపీనాథ్, నాయకులు గోళ్ళ ఇస్సాక్, నండూరి భాస్కర్ ప్రసాద్, చిమట శ్రీనివాసరావు, నక్కన బోయిన శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

చేసిన మంచిని చెప్పేందుకే

కనుమూరు(గంపలగూడెం): గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించేందుకే పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తిరువూరు శాసన సభ్యులు కే రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండం కానుమూరులో శుక్రవారం పల్లెకుపోదాం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్,, సర్పంచ్ మందా మారేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు పగడాల రాజేశ్వరి, సొసైటీ అధ్యక్షుడు చెరుకు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు చెరుకు నరసారెడ్డి, గోగులమూడి చెన్నకేశవరెడ్డి, వేములకొండ రాంబాబు, ఉప సర్పంచ్ అట్లూరి వెంకటకృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ వజ్రాల శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోట దాసు, సీహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నాగనర్సిరెడ్డి



విస్సన్నపేట సచివాలయం-1లో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



అన్నవరంలో అభివృద్ధి, పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఆరేపల్లి శిరీష



గుంటుపల్లిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించిన ఎంపీపీ జోత్స్న, నాయకులు



ఆగిరిపల్లి-1 సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు

జి.కొండూరు: మండల పరిధి కవులూరు గ్రామంలోని సచివాలయం–2 పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం నిర్వహించారు. వై ఏపీ నీడ్స్ జగన్ నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవతంగా కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాలని కోరారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: మండలంలోని రంగాపురం సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పార్టీజెండాను ఎగురవేసి వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలువేసిఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగాపురం సచివాలయ పరిధిలో కేవలం పింఛన్ల నిమిత్తం రూ.10. 15కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. సంక్షేమానికి రూ.38.83 కోట్లు, అభివృద్ధికి రూ.3.07 కోట్లు హెచ్చించినట్లు తెలిపారు. మరోసారి జగనన్న సీఎం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మైలవరం మార్కెట్‌యార్డు చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, బొలగాని తిరుపతిరావు, రంగాపురం సర్పంచ్ పడిశాల సునీల, రామినేని వీరస్వామినాయుడు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

రెడ్డిగూడెం: మండలంలోని మద్దులపర్వ గ్రామానికి చెందిన మరీదు వెంకటనరసమ్మ ఇటీవల మరణించింది. యూనియన్ బ్యాంక్ నుంచి పీఎంజేజేబీవై పథకం ద్వారా మంజూరైన రూ.2 లక్షల నగదును ఆమె భర్త మరీదు పెద్ద వెంకటేశ్వరరావుకు శుక్రవారం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు, సీనియర్ నాయకులు రామినేని వీరస్వామినాయుడు, యూనియన్ బ్యాంకు మేనేజర్ ఇర్ఫాన్ బాషా, రామకృష్ణ, రామచారి, యూనియన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

ఆగిరిపల్లి: మండలంలోని ఈదులగుడెంకు చెందిన ఓరుగంటి నాగరాజు (31) మరణించిన నేపథ్యంలో మృతుడి భార్యకు వైఎస్సార్ బీమా ద్వారా ముందుగా రూ.10 వేలను శుక్రవారం అందజేశారు. మిగిలిన రూ.90 వేలను 15 రోజుల్లో నాగరాజు భార్య లక్ష్మి బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు నండూరి భాస్కర్‌ప్రసాద్, ఆరేపల్లి రామకృష్ణ, పెనుముచ్చు రాంబాబు, నాగెళ్ల నాగేంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు ఈలప్రోలు వెంకట సుబ్బయ్య, వలంటీర్ పెనుముచ్చు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

విస్సన్నపేట: స్థానిక రైతు బరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం జిల్లా అధ్యక్షుడు దోర్నాల దామోధరరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి పాల్గొన్నారు. విస్సన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండలి సభ్యులందరూ తీర్మానం చేశారు. ఏఓ రాజ్యలక్ష్మి, ఉద్యాన అధికారి నరేంద్రకుమార్, ఎలక్ట్రికల్ ఏఈ విజయ్‌భాస్కర్, మండలి సభ్యులు కోటా శ్రీనివాసరావు, కాసర చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల రక్తదానం

మైలవరం: రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భవానిపురం ఆంధ్రా హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, మనం చేసే రక్త దానం ప్రమాదంలో ఉన్నవారికి ప్రాణం పోస్తుందన్నారు. విద్యార్థులు రక్త దానం చేసి ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చన్నారు. ఆరోగ్యంగా ఉన్న యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలన్నారు. ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అచ్యుతబాబు విద్యార్థులు రక్తం త్వరగా ఉత్పత్తి అవడానికి ఏ ఏ జాగ్రతలు తీసుకోవాలో తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.శివ హరిప్రసాద్, ఎస్.ఉమామహేశ్వరరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్యాంచ్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఇంజినీర్ల సాయం

ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్ కోల్ ప్లాంటులో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మల్లవరపు శౌరిబాబు కుటుంబానికి ఎన్టీటీపీఎస్ స్టేజ్–5 ఇంజినీర్లు అండగా నిలిచారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతుగా రూ.63,300 నగదు సమకూర్చి ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ నవీన్‌గౌతమ్‌కు శుక్రవారం అందజేశారు. ఇంజినీర్ల దాతృత్వాన్ని సీఈ కొనియాడారు. త్వరలో బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తామని సీఈ తెలిపారు. ఎస్ఈలు సీహెచ్ రమణమూర్తి, ప్రసాద్, డీఈలు శ్యామ్ సుధాకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ సైన్స్ డే

మైలవరం: కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం విభాగాధిపతి వి.ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో వరల్డ్ సైన్స్ డే సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్‌పై విద్యార్థులకు పోటీలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు చదువులో పోటీతత్వం అలవర్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వైస్ ప్రిన్సిపాల్ పీ రంగారావు, డాక్టర్ ఫణికుమార్, రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ పీ. స్వామి పాల్గొన్నారు. వి.ప్రవీణ ప్రథమ బహుమతి, ఎస్.కే నదీం పాషా ద్వితీయ బహుమతి, కే యామిని తృతీయ బహుమతి పొందారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాతా

ఏ.కొండూరు: మండలంలోని కంభంపాడు గ్రామంలో పీఏసీఎస్ బ్యాంకులో శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు నరేడ్ల వీరారెడ్డి, సెక్రటరీ కోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్, తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్: 9440764148
తి.10-11-2023

విద్యార్థులకు చెకుముకి ప్రతిభ పరీక్ష

గంపలగూడెం: జన విజ్ఞాన వేదిక, యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాల స్థాయిలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. 17 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 1200 మంది విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాల స్థాయి విజేతలు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని జన విజ్ఞాన వేధిక మండల అధ్యక్ష, కార్యదర్శులు గిరి, సైదులు తెలిపారు.

రెడ్డిగూడెం: మండలంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్టును శుక్రవారం నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 1115 మంది విద్యార్థులు హాజరయ్యారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ జి.మల్లికార్జునరెడ్డి తెలిపారు.

తిరువూరు: మండలంలో పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో ఈ పరీక్ష జరగగా, 2 వేల మంది హాజరైనట్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, సుదర్శన్ తెలిపారు.



గంపలగూడెం కేజీబీవీలో చెకుముకి టాలెంట్ టెస్టుకు హాజరైన విద్యార్థులు

ముసుకుళ్ళ(తిరువూరురూరల్): మండలంలోని మునుకుళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చెకుముకి పరీక్ష నిర్వహించారు. హెచ్‌ఎం బీ వీరభద్రరావు పర్యవేక్షణలో జరిగిన పరీక్షకు 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

చాట్రాయి: పోలవరం జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం సమగ్ర శిక్ష సౌజన్యంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. 8,9,10 తరగతులకు చెందిన 60 మంది ఈ పరీక్ష రాసారని ఉపాధ్యాయులు రత్తయ్య, కృష్ణారావు తెలిపారు.

ధాన్యం నమూనాల సేకరణ పక్కాగా ఉండాలి

మైలవరం: రైతులు రైతు భరోసా కేంద్రాలకు (ఆర్‌బీకేలు) తీసుకువచ్చే పంటలో పక్కాగా శాంపిల్స్ సేకరించాలని సివిల్ సప్‌లెస్ జిల్లా మేనేజర్ జీ వెంకటేశ్వర్లు తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం కొత్తగా నియమించబడిన ఆర్‌బీకే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంపిల్స్‌ను సంచులలో వేసుకుని తీసుకురావాలని, అందువలన సంచిలోని ధాన్యం కారిపోయే బరువు తగ్గి మెజర్‌మెంట్‌లు మారతాయన్నారు. కొత్తగా నియమితులైన టెక్నికల్ అసిస్టెంట్‌లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు తమకు కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే రిపోర్టు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ వద్దకు వచ్చిన వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీ

తిరువూరు: మండలంలో శుక్రవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న 137 మంది వినియోగదారులకు రూ.4.50 లక్షల జరిమానా విధించారు. విజిలెన్స్ ఈఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 39 బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. 2315 గృహసర్వీసులు, 96 వాణిజ్య సముదాయాల్లో తనిఖీలు చేసినట్లు తిరువూరు ఏడీఈ రామకృష్ణ తెలిపారు. నూజివీడు ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ సత్యనారాయణ, పలువురు అధికారులు తనిఖీల్లో పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తిరువూరు డివిజన్
99510 20399 (తిరువూరు,
99122 20544 (నూజివీడు)
90102 23734 (మైలవరం)
Office mail : sakshiads@gmail.com

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీ కంచర్ల రాజారావు గారు
తిరువూరు, ఎన్.టి.ఆర్. జిల్లా
జననం: 06-01-1941 మరణం: 01-11-2023
కీ॥శే॥ శ్రీ కంచర్ల రాజారావు గారి మృతికి అంజలి ఘటిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ...
దారా రాము, ట్రెజరర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, తిరువూరు
సాయి మణికంఠ జ్యూయలర్స్, ప్రొ: దారా రవికుమార్, తిరువూరు
బాబా మెడికల్స్, కూరగాయల మార్కెట్, తిరువూరు
ఉల్లి & అల్లం వ్యాపారం, తిరువూరు
కూరగాయల మార్కెట్, తిరువూరు

శ్రద్ధాంజలి

మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, మాకు ఆదర్శమూర్తిగా నిలిచిన మీరు మా నుండి దూరమవడం మాకు తీరనిలోటు. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శ్రీ కంచర్ల రాజారావు గారు
తిరువూరు, ఎన్.టి.ఆర్. జిల్లా
జననం: 06-01-1941 మరణం: 01-11-2023
భార్య: కంచర్ల భారతి
కుమారుడు-కోడళ్ళు
అడ్వకేట్ అడ్వకేట్
కుమార్తెలు-అల్లుళ్ళు
వేములపల్లి మాణిక్యాలరావు-గీత
మనుమలు:
మనుమరాండ్రు:
మునిమనుమరాండ్రు:
మునిమనుమడు:
చెల్లెళ్ళు:
బావమరిది:
పెద్దకర్మ: ది. 11-11-2023 శనివారం తిరువూరులో మా స్వగృహమునందు జరుగును